బీఆర్ఎస్ నాయకుడికి మాజీ మంత్రి ఈశ్వర్ పరామర్శ

రమణారావును పరామర్శిస్తున్న కొప్పుల ఈశ్వర్

పెగడపల్లి, సెప్టెంబర్ 3: బీఆర్ఎస్ రాష్ట్ర నేత, పెగడపల్లి సహకార సంఘం చైర్మన్ వోరుగంటి రమణారావు అనారోగ్యంతో బాధపడుతుండగా, మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. రమణారావు ఇటీవల ముక్కుకు శస్త్ర చికిత్స చేసుకోగా, కరీంనగర్‌లోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. మాజీ మంత్రి ఈశ్వర్ కలిసి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సాగి శ్రీనివాసరావు తదితరులున్నారు.

నూతన కార్యవర్గం నియామకం

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 3 : జిల్లా కేంద్రంలోని ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు కొంక వేణు వ్యవహరించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారులుగా కరీంనగర్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంఘం అధ్యక్షుడు మహేంద్రకుమార్, కరీంనగర్ జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు సీహెచ్ శశిధర్ శర్మ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా సారంగాపూర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు, కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్, వైస్ ప్రెసిడెంట్‌గా కథలాపూర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ, జాయింట్ సెక్రటరీగా జగిత్యాల కళాశాల ప్రిన్సిపాల్ నాగభూషణం, కోశాధికారిగా కోరుట్ల కళాశాల ప్రిన్సిపాల్ గౌస్ రెహమాన్, మహిళా కార్యదర్శిగా ధర్మపురి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శైలజ, ఈసీ మెంబర్‌గా మల్యాల కళాశాల ప్రిన్సిపాల్ శివ రామకృష్ణను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని జగిత్యాల జిల్లా ఇంటర్ విద్యా నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 3 : మండలంలోని గుమ్లాపూర్ శివారులో జరిగిన మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం, మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామ బర్రె పార్థు, దనిశెట్టి భూమేశ్, కట్కం నవీన్ బైక్‌పై కోరుట్లకు వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొట్టడంతో కట్కం నవీన్(27) అక్కడిక్కడే మృతి చెందాడు. గాయాలైన వారిని కోరుట్ల దవాఖానకు తరలించారు.

వివాహితను వేధించాడని యువకుడిపై ఫిర్యాదు

మల్యాల, సెప్టెంబర్ 3 : మండలంలోని ఓ గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న గూడెంలో ఓ వివాహితను వేధింపులకు గురి చేశాడని యువకుడిపై వివాహిత కుటుంబ సభ్యులు మల్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మల్యాల ఎస్ఐ నరేశ్‌ను వివరణ కోరగా విచారణ జరుపుతున్నామని, పూర్తివివరాలు త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.

ఉగ్ర గోదావరి

- ఉధృతంగా ప్రవహిస్తున్న నది
- తీర ప్రాంత వాసులను అప్రమత్తం చేసిన అధికారులు

ధర్మపురి వద్ద ప్రవహిస్తున్న గోదావరి నది

ధర్మపురి, సెప్టెంబర్ 3 : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీ రాంసాగర్‌ప్రాజెక్టు, కడెం ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో ధర్మపురి వద్ద మంగళవారం గోదావరి వరద ఉధృతి పెరిగింది. సంతోషిమాత గుడిని ఆనుకొని గోదావరి ప్రవహించింది. గోదావరిలో లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా పోలీస్ సిబ్బంది భక్తులను అప్రమత్తం చేశారు. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్ అధికారులు సూచించారు. గోదావరి వరద ఉధృతిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

కమ్మునూర్ వద్ద..

సారంగాపూర్, సెప్టెంబర్ 3 : బీర్‌పూర్ మండలంలోని కమ్మునూర్ వద్ద మంగళవారం గోదావరి ఉధృతంగా ప్రవహించింది. వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరద తోపాటు ఒర్రెలు, వాగుల ద్వారా నీరు గోదావరిలోకి చేరుతుండడంతో ప్రవాహం పెరుగుతోంది. గోదావరి తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఇక్కడ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో లచ్చాలు, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులున్నారు.

వెల్గటూర్, సెప్టెంబర్ 3 : గోదావరి నదీ తీర ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. వెల్గటూర్ మండలంలోని చెగ్యాం, మొక్కట్రావుపేట, కోటిలింగాల గ్రామాలను మంగళవారం ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెగ్యాం ముంపు గ్రామంలో పరిహారం అందక కొన్నేళ్లుగా పాత పాఠశాలలో తలదాచుకుంటున్న 19 కుంటుంబాల వారు ఇక్కడ ఖాళీచేసి ఆర్అండ్ఆర్ కాలనీలో ఉన్న నూతన పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలివెళ్లాలని సూచించారు. ఆయన వెంట డీఎస్పీ రఘుచందర్, సీఐ రాజనర్సింహారెడ్డి, ఎస్ఐ ఆర్ ఉమాసాగర్, నాయకులున్నారు.

మల్లాపూర్, సెప్టెంబర్ 3: భారీ వర్షాల వల్ల గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని వాల్గొండ శివారులో గోదావరి నది వరద ఉధృతిని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడంతో గోదావరికి వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు. మల్లాపూర్ మండలంలోని గోదావరి నది తీరగ్రామాలైన ఓబులాపూర్, సంగెం-శ్రీరాంపూర్, పాతదాంరాజ్‌పల్లి, కొత్తదాంరాజ్‌పల్లి, వాల్గొండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. ఇక్కడ తహసీల్దార్ వీర్‌సింగ్, ఇన్‌చార్జి ఎంపీడీవో జగదీశ్, ఎస్ఐలున్నారు.

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 3 : వర్ష ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ ఉమామహేశ్వరరావు అన్నారు. పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను కోరుట్ల సీఐ సురేశ్‌బాబు, మున్సిపల్ కమిషనర్ తిరుపతితో కలిసి పరిశీలించారు. ఇక్కడ ఎస్ఐలు శ్రీకాంత్, శ్వేత, శ్యామ్‌రాజ్, బీఆర్ఎస్ మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, తదితరులున్నారు.

పెద్ద చెరువును పరిశీలించిన ఎమ్మెల్సీ

రాయికల్, సెప్టెంబర్ 3 : పట్టణంలోని పెద్ద చెరువు అధిక వరద ఉద్రిక్తతతో డ్యామేజ్ అయిన తూములు, మత్తడిని పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. బోర్నపల్లి వంతెన వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఇక్కడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులున్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ ధ్వంసం

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 3 : కల్లూరు గ్రామ శివారులోని వాగుపై ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ వరద ఉధృతికి కొట్టుకపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. మిషన్ భగీరథ డీఈ ఆనంద్ వర్షానికి పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయాలని తెలిపారు. ఇక్కడ కార్యదర్శి ప్రశాంత్, నాయకులు అంజయ్య, సంకె రాకేశ్, జగన్ రావు, శేఖర్, వీరస్వామి, రమేశ్ ఉన్నారు.

మేడిపల్లి, సెప్టెంబర్ 3 : బీమారం మండలం రాగోజిపేట రాణవేణి నర్సు ఇల్లు మంగళవారం కూలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. నిరుపేదను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నలుగురికి తహసీల్దార్లుగా ప్రమోషన్లు

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 3 : జిల్లాలో నలుగురు డిప్యూటీ తహసీల్దార్లకు తహసీల్దార్లుగా ప్రమోషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీ జోన్-1 పరిధిలోని పలువురు డిప్యూటీ తహసీల్దార్లకు తహసీల్దార్లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్వర్వులు జారీ చేయగా, జగిత్యాలకు చెందిన ఎండీ వకీల్‌ను భద్రాద్రి కొత్తగూడెం, బోగ శశిధర్‌ను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు, చెలుకల కృష్ణను నిజామాబాద్, ముత్యాల శ్రీనివాస్‌ను వరంగల్ జిల్లాకు కేటాయించారు. ఉద్యగోన్నతి పొందిన తహసీల్దార్లను అధికారులు, ఉద్యోగ సంఘ నాయకులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు యోగాభ్యాసకులు

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 3: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో గల 'ప్రయోగిల్లు'లో యోగాభ్యాసం చేస్తున్న పలువురు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకుడు మరిపెల్లి ప్రవీణ్ తెలిపారు. జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో జగిత్యాలలో జరిగిన జిల్లాస్థాయి యోగాసన పోటీల్లో 'ప్రయోగిల్లు' యోగాభ్యాసకులు 16 నుంచి 45 సంవత్సరాల విభాగంలో శ్రీలత, ఆమని, రూపా, శిరీష, ప్రదీప్, సుమలత ఉత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. అండర్-16 విభాగంలో రవీందర్ సిల్వర్ మెడల్ సాధించాడన్నారు. వీరంతా హైదరాబాద్‌లో త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతసురేశ్

టీస్టాల్‌లో టీ తాగుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతసురేశ్

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 3 : మహిళలు ఆర్థికంగా ఎదగాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ ఆకాంక్షించారు. జగిత్యాలలోని జంబిగద్దె వద్ద భవాని గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో అవంతిక టీస్టాల్, మిల్క్ పార్లర్ ఏర్పాటు చేసిన సందర్భంగా సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల సాధికారత కోసం బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం బడ్జెట్‌లో వేల కోట్లు కేటాయించిందన్నారు. ఇక్కడ వెల్దుర్తి మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్, నాయకులు ప్రణయ్, దావ శేఖర్, సాయి,రాజేశ్,రాజు,షఫీ, తదితరులున్నారు.

బీఆర్ఎస్ యూత్ నాయకుడికి పరామర్శ

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 3 : జగిత్యాల పట్టణ బీఆర్ఎస్ యూత్ నాయకుడు షేక్ యూసఫ్ అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా మంగళవారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా పాలాస ఫౌండేషన్ డే ఉత్సవాలు

పాలాస పరిశోధనా స్థానంలోని ఉత్సవాల్లో పాల్గొన్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు, ప్రొఫెసర్లు

జగిత్యాల టౌన్, సెప్టెంబరు 3 : పాలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ 10వ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఇన్‌చార్జి ఏడీఆర్ డాక్టర్ శ్రీలత పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పరిశోధనా స్థానం నుంచి విడుదలైన వరి, నువ్వు రకాలు దేశ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. ఈ సంవత్సరం అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలకు ఉత్తమ కాలేజీ అవార్డు వచ్చిందని కొనియాడారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను, బోధన, బోధనేతర సిబ్బందిని అభినందించారు. ప్రొఫెసర్ డాక్టర్ బలరాంకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బెస్ట్ టీచర్, బెస్ట్ శాస్త్రవేత్త అవార్డు రావడం అభినందనీయమన్నారు. ఏవో దేవయ్య, అసిస్టెంట్ కంట్రోలర్ పురుషోత్తం, బోధన, బోధనేతర సిబ్బంది, ట్రైంస్కేల్, అవుట్ సోర్సింగ్, విద్యార్థులు రాజేంద్రనగర్‌లో జరుగుతున్న ఫౌండేషన్ డే కార్యక్రమాన్ని యూట్యూబ్ ద్వారా వీక్షించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాయికల్, సెప్టెంబర్ 3 : పట్టణంలోని ఒక గార్డెన్‌లో మంగళవారం 182 మందికి మంజూరైన 37 లక్షల 12 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, ప్యాక్స్ చైర్మన్లు దీటి రాజిరెడ్డి, రాజలింగం, సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, గన్నె రాజిరెడ్డి, రవీందర్ రావు, పడిగెల రవీందర్ రెడ్డి, నారాయణ గౌడ్, మోహన్‌రావు, సురేందర్ నాయక్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 3: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు గెస్ట్ లెక్చరర్ పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకయ్య మంగళవారం తెలిపారు. యూజీసీ నెట్, సెట్, పీహెచ్‌డీ కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు కళాశాలలో తమ పూర్తి బయోడేటాతో విద్యార్హతకు సంబంధించి నకలు ధృవపత్రాలతో కూడిన సెట్‌ను సమర్పించాల పేర్కొన్నారు. ఈ నెల 9న ఒరిజినల్ సర్టిఫికెట్లతో అభ్యర్థులు కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు.

ఇద్దరు బ్యాటరీ దొంగల అరెస్ట్

పెగడపల్లి, సెప్టెంబర్ 3: నందగిరి గ్రామ సమీపంలో మంగళవారం ఇద్దరు బ్యాటరీ దొంగలను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రవికిరణ్ పేర్కొన్నారు. మండలంలోని నందగిరి, ఐతుపల్లి గ్రామాల్లో ఇటీవల ఇంటి వద్ద పార్క్ చేసిన వాహనాలకు సంబంధించిన బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు నందగిరి గ్రామ సమీపంలో తనిఖీ చేయగా, బ్యాటరీలు దొంగిలించిన ఇద్దరు వ్యక్తులతో సహా వారి వద్ద రెండు బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నామన్నారు. మల్యాల మండలం లంబాడిపల్లికి చెందిన మాధవేని ప్రశాంత్, అంజయ్య బ్యాటరీలు ఎత్తుకెళ్లారని, వారిద్దరిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 3 : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, కోటి నవదుర్గ సంయుక్తంగా నలుగురు విద్యార్థినులకు మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. దాతలు లయన్ గుంటుక సురేశ్‌బాబుప్రసన్నలక్ష్మి కుమారుడు డాక్టర్ గుంటుక లహరీస్ సైకిళ్లను అందజేశారు. ఇక్కడ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కుందారపు మహేందర్, పోతని శ్రీలత, కార్యదర్శులు నరేందర్, జలపతిరెడ్డి, రోజారమణి, పోతని ప్రవీణ్‌కుమార్, ఆడెపు కమల-మధు, అన్నం అనిల్, జగన్, రఘునందన్, మహేశ్, ఎంఈవో నరేశం ఉన్నారు.

ఆయిల్ పాం తోటల పరిశీలన

వెల్గటూర్, సెప్టెంబర్ 3 : వెల్గటూర్ మండలంలోని కప్పరావుపేటలో ఉన్న ఆయిల్ పాం, పత్తి, వరి చేలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వచ్చే తెగుళ్లను వాటి నివారణ మార్గాలను రైతులకు వివరించారు. అనంతరం ఫాం ఆయిల్ సాగు చేస్తున్న రైతులకు సూచనలు చేశారు. ఇక్కడ వెల్గటూర్ ఏఈవో మౌనిక, రైతులున్నారు.

నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 3 : వినాయక నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండప నిర్వాహకులు అన్ని అనుమతులు తీసుకొని నవరాత్రోత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఇక్కడ సీఐ సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఎస్ఐ శ్రీకాంత్, శ్వేత, శ్యాంరాజ్, నవీన్, తదితరులున్నారు.

కాలేయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 3 : పట్టణంలోని ఆదిత్య దవాఖానలో మంగళవారం కాలేయ వ్యాధి నిర్ధారణ పైబ్రోస్కాన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. డాక్టర్ రంగనాథ్ ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించి, జాగ్రత్తలు సూచించారు. ఇక్కడ హాస్పిటల్ నిర్వాహకులు ఎండీ ఇక్బాల్, ఆరిఫ్ సిబ్బంది ఉన్నారు.

విషజ్వరంతో యువకుడి మృతి

రాజ్‌కుమార్ (ఫైల్)

సారంగాపూర్, సెప్టెంబర్ 3 : మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ విష జ్వరంతో బాధపడుతూ కరీంనగర్‌లో మంగళవారం దవాఖానలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. రాజ్‌కుమార్ కోనాపూర్ సొసైటీలో సీఈవోగా పనిచేస్తున్నాడు. వారం రోజుల నుంచి జ్వరంతో బాధపడుతుండగా సోమవారం కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పేర్కొన్నారు. గ్రామంలో నెలరోజుల్లో అనారోగ్యం, జ్వరాలతో పది మంది వరకు మృతి చెందినట్లు బీఆర్ఎస్ నాయకులు తేలురాజు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217
PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఎమ్మెల్యే పరామర్శ

సారంగాపూర్, సెప్టెంబర్ 3 : పెంబట్ల గ్రామ చంది రాజ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం పరామర్శించారు. అలాగే మీసాల లింగయ్య భార్య యేసుమని అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించారు. ఇక్కడ నాయకులు కోల శ్రీనివాస్, గురునాథం మల్లారెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, మల్లేశ్, రమేశ్, విజయ్, తిరుపతి, లింగారెడ్డి తదితరులున్నారు.

మహిళల రక్షణకే షీటీమ్స్

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 3 : మహిళల రక్షణకు షీటీమ్స్ ప్రత్యేకంగా పనిచేస్తున్నాయని షీటీమ్ ఎస్ఐ వాలీబేగ్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు టీఆర్ నగర్‌లోని జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, విద్యార్థినులను వేధిస్తే షీటీమ్ పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 87126 70783 లేదా 100కు డయల్ చేయాలని సూచించారు. ఇక్కడ మహిళా కానిస్టేబుల్ సౌజన్య, పూజిత, ఉపాధ్యాయులున్నారు.

పంటలపై అవగాహన

కొడిమ్యాల, సెప్టెంబర్ 3 : మండలంలోని పూడూర్ గ్రామంలో రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి, పత్తి పంటల్లో మార్పులపై, చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పర్లపల్లి జ్యోతి, ఏఈవోలు గ్రీష్మ, మంజుల, రాజేశ్ తదితరులున్నారు.

చెరువుకు గండికొట్టిన రైతులు

సారంగాపూర్, సెప్టెంబర్ 3 : మండలంలోని అర్పల్లి గ్రామ శివారులోని మునీశ్వరుల చెరువుకు కొంతమంది రైతులు గండి కొట్టారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రమేశ్, ఎస్సారెస్పీ అధికారులు మత్తడిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. చెరువు నిండడంతో కొంతమంది రైతులు తమ పొలాలు మునిగిపోతాయని ఊరివైపు చెరువు కు గండి కొట్టారు. గ్రామ గంగపుత్రులు మత్తడిని ధ్వంసం చేయడంపై తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

బీర్‌పూర్ సహకార సంఘం సందర్శన

సారంగాపూర్, సెప్టెంబర్ 3 : బీర్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మంగళవారం జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. సహకార సంఘం అధ్యక్షుడు ముప్పాల రాంచందర్‌రావు, జిల్లా సహకార అధికారి మానోజ్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఇక్కడ సీఈవో తిరుపతి, కృష్ణారావు, సంఘ సభ్యులున్నారు.

ప్రజలను అప్రమత్తం చేయాలి

మెట్‌పల్లి, సెప్టెంబర్ 3: లోతట్టు ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఉన్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి సూచించారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణంలోని 17,20 వార్డులను సందర్శించారు. లోతట్టు ప్రాంతాల్లోని డ్రైనేజీలను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషర్ మోహన్, సిబ్బంది ఉన్నారు.

మారుతీనగర్, సెప్టెంబర్ 3 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో ఆయన రోగుల ఓపీని పరిశీలించారు. సాయిరాం కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అంజిత్‌రెడ్డి, వైద్యులు వాణిరెడ్డి, కృష్ణవేని, సిబ్బంది ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 3: మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో జ్వర పీడితుల సంఖ్య, వారికి అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. అనంతరం వెల్లుల్ల పంచాయతీని తనిఖీ చేశారు. ఇక్కడ మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, కార్యదర్శి నారాయణ, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

జగిత్యాల, సెప్టెంబర్ 3 : హైదరాబాద్‌లో ఓసీ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని విద్యుత్ శ